# 1. సందడే - సందడి

పాఠం



వంకాయ పెండ్లి కుదిరింది
కూరగాయల సందడి చూడండి
ఆనపకాయ రంగులు వేసింది
మునగకాయ ముగ్గులు పెట్టింది


పాలకూర పందిరి వేసింది
అరటికాయ అన్నం పెట్టింది
బంగాళదుంప బజ్జీలు చేసింది
తమలపాకు తాంబూలమిచ్చింది

జామకాయ జడలు వేసింది
పనసపండు పూలు పెట్టింది
బత్తాయి బట్టలు తెచ్చింది
బెండకాయ బ్యాండు కొట్టింది

టమాటా తాళి కట్టింది
ఉల్లిపాయ ఊరేగించింది
నన్నూ పిలిచారని
గుమ్మడికాయ గంతులు వేసింది.

©SCERT not to be republished

## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో ఏ ఏ కూరగాయలు, పండ్లు ఉన్నాయి?

(ఆ) మీకు ఇష్టమైన పండ్లు, కూరగాయల పేర్లు చెప్పండి.

(ఇ) పెళ్ళి ఎవరెవరికి జరిగింది?

(ఈ) వంకాయపెళ్ళికి ఎవరెవరు వచ్చారు?

(ఉ) పెళ్ళికూతురిని ఎవరెవరు ముస్తాబు చేశారు?

(ఊ) 'సందడే - సందడి' గేయాన్ని లయబద్ధంగా పాడండి. అభినయించండి.

(ఎ) కింది గేయాన్ని పొడిగించండి.

టమాటా తాళి కట్టింది
ఉల్లిపాయ ఊరేగించింది
నన్నూ పిలిచారని
గుమ్మడికాయ గంతులు వేసింది.
నన్ను పిలిచారని పొట్లకాయ................
నేనూ వచ్చానని దొండకాయ.................
.................................................



## చదవండి

(అ) కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదవండి.


అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ త థ ద ధ న
ప ఫ బ భ మ య ర ల వ
శ ష స హ ళ ఱ

వర్ణమాలలోని ఏ ఏ అక్షరాలు పాఠంలో ఉన్నాయో చూసి వాటికి '◯' చుట్టండి. పదాలను చదవండి.

© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఆ) కింది వాక్యాలను గేయంలో గుర్తించండి. గీత గీయండి.



- ఆనపకాయ రంగులు వేసింది.
- బంగాళదుంప బజ్జీలు చేసింది.
- పనస పండు పూలు పెట్టింది.
- ఉల్లిపాయ ఊరేగించింది.

(ఇ) పాఠంలో కొన్ని కూరగాయల పేర్లు ఉన్నాయి? వాటికింద గీత గీయండి.

(ఈ) పాఠంలో 'వేసింది', 'పెట్టింది' వంటి పదాలు మరికొన్ని ఉన్నాయి. వాటికింద గీత గీయండి.


(ఉ) కింది పదాలు చదవండి. గీత గీసిన అక్షరాలలో తేడా గుర్తిస్తూ చదవండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పటం | – | కంఠం | అల | – | ఆట |
| దయ | – | ధనం | ఇల | – | ఈగ |
| సంగం | – | సంఘం | ఉమ | – | ఊడ |
| కంచం | – | పింఛం | ఎకరం | – | ఏతం |
| జలం | – | ఝషం | ఒక | – | ఓడ |
| డమరు | – | ఢంకా | బలం | – | భయం |
| లత | – | రథం | పలక | – | ఫలం |





© SCERT not to be republished

(ఊ) కింది చిత్రాలకు పేర్లు రాయండి. ఆ పదాలు ఉపయోగించి వాక్యాలు చెప్పండి.


   

__________ __________ __________ __________

__________ __________ __________ __________

(ఎ) ఎలుకతోక ఆట : కింది పదాలు చదవండి. పదంలోని చివరి అక్షరంతో మొదలయే పదాలను ఎలుక తోకతో కలపండి.



కడవ పండగ రంపం

లత వల కంకణం

తగరం గడప పనస సంతకం

(ఏ) కింది అక్షరాలను సరిచేసి పదాలు రాయండి.

ఉదా: 1. పఆనయకా ఆనపకాయ

2. యకావం ______________________

3. టిరయఅకా ______________________

4. పళగాబందుం ______________________


5. నసప ______________________

6. మాటటా ______________________



© SCERT not to be republished

(ఐ) కింది బొమ్మల పేర్లను గళ్లలో రాయండి. తమాషా చూడండి.

1. 

2. 

3. 

4. 

| | | |
|---|---|---|
| 1. | | |
| 2. | | |


| | | |
|---|---|---|
| 3. | | |
| 4. | | |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## రాయండి

(అ) వర్ణమాలలోని అక్షరాలను పాఠంలో గుర్తించి కింది గళ్లలో రాయండి. వాటితో ఏర్పడే 2, 3, 4 అక్షరాల పదాలు రాయండి.



| | | | |
|---|---|---|---|
| ర | జ | య | |
| | | | |
| | | | |
| | | | |

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| ఉదా: అల | పనస | తలగడ |
| అర | అమల | అలమర |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |

(ఆ) కింది వాక్యాలు చదవండి. బొమ్మ బదులు పేర్లు చేర్చి వాక్యాలు రాయండి.

ఉదా:  పెండ్లి జరిగింది.

వంకాయ పెండ్లి జరిగింది.

1.  తాళి కట్టింది.


..........................................................................

..........................................................................

2.  పూలు తెచ్చింది.

..........................................................................

..........................................................................

3.  అన్నం పెట్టింది.

..........................................................................

..........................................................................

© SCERT not to be republished

(ఇ) "మనం చదవగలం" వాక్యంలోని అక్షరాలతో కొత్త పదాలు రాయండి.

ఉదా: మంచం ______ ______

______ ______ ______

______ ______ ______

(ఈ) కింది అక్షరాలతో మొదలయే పదాలు రాయండి.

| క | అ | మ | ఊ | బ |
|---|---|---|---|---|
| ఉదా: కడవ | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

© SCERT not to be republished

(ఉ) కిందివాటిలో ఏదైనా ఒక కూరగాయ బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రెండు వాక్యాలు రాయండి.



| | |
|---|---|
| | |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ